

## కాత్యాయిని దుర్గామాత ఆలయంలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు



సిటీబ్యూరో, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగోల్ మత్తుగూడలోని శక్తి మంత్రపీఠం, కాత్యాయిని దుర్గామాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి శక్తి మంత్ర పీఠాధిపతులు ఠాగూర్ సూర్యప్రతాప్‌సింగ్ మహారాజ్, ఉప పీఠాధిపతులు, ప్రముఖ సాఫ్ట్‌వేర్ నిపుణులు ఠాగూర్ సుధీర్‌సింగ్, ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ సునీల్‌సింగ్, సైకియాట్రిస్ట్ డాక్టర్ శక్తిసింగ్ మహారాజ్ చండీ హోమంతో పాటు అర్చన, మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.



లెక్చరర్స్‌కాలనీలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మన్సూరాబాద్ డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు ధనలక్ష్మి. - మన్సూరాబాద్

# అభివృద్ధి చేశా.. ఆదరించండి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



రోషన్‌దౌలా వాసుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, అక్టోబర్ 22: ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని, తనను ఆదరించి మరోసారి అసెంబ్లీకి పంపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. ఆదివారం హస్తినాపురం డివిజన్ రోషన్ దౌలా, సూర్యాటౌన్‌షిప్ కాలనీల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకున్నామన్నారు. రోషన్‌దౌలా ప్రజల అభీష్టం మేరకే తరలింపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపించే నాయకుడు కేసీఆర్ అన్నారు. ఆయనను హ్యాట్రిక్ సీఎంగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అందోజు సత్యం చారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, రాష్ట్ర నాయకుడు కుంట్లూర్ వెంకటేశ్‌గౌడ్, నారగోని శ్రీనివాస్ యాదవ్, గోపిసింగ్ నాయక్, రెడ్డిమల్ల పెద్ద కృష్ణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం



సమావేశంలో పాల్గొన్న చింతల రవికుమార్, శ్రీధర్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్ తదితరులు

వనస్థలిపురం, అక్టోబర్ 22: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ తెలిపారు. బీజేపీ శక్తికేంద్రం ఇన్‌చార్జి నాంపల్లి శ్రీనివాస్, మైనార్టీ సెల్ నాయకుడు సలీమ్, ఓబీసీ సెల్ నాయకులు వేణు, నరేశ్ తమ 150మంది అనుచరులతో చింతల రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని సన్మానించారు. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారన్నారు. ఎల్బీనగర్‌లో సుధీర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోవద్దని విజ్ఞప్తి చేశారు. యువత బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గడ్డం మల్లేశ్‌గౌడ్, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.








శివగంగా కాలనీ దుర్గాదేవి మండపం వద్ద పూజలు నిర్వహించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి తదితరులు. - ఎల్బీనగర్, అక్టోబర్ 22



గౌతంనగర్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు. - ఎల్బీనగర్, అక్టోబర్ 22



చంద్రపురికాలనీలో బతుకమ్మ ఉత్సవాలు. - మన్సూరాబాద్, అక్టోబర్ 22




